# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# హస్తం వస్తే చస్తం..

**ఆ చీకటి రోజులు మర్చిపోలేం**

- కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకటతో ఇబ్బందులు పడ్డాం
- మూడు గంటల కరెంటుతో పంటలు ఎండి అప్పుల పాలైనం
- పట్వారీ వ్యవస్థతో ఆగమైనం




## కాంగ్రెస్‌కు ఓటేసి ముండ్ల కంపల పడం..

బాన్సువాడ రూరల్: కాంగ్రెస్ పార్టీ అంటేనే.. మొత్తం మోసాలు. ఇచ్చిన మాట నిలవెట్టుకోదు. గప్పట్లనే ఫ్రీ కరెంటని జెప్పి రైతులను నిండా ముంచిండ్రు. ఒక్కతీరు బాధలు పెట్టిండ్రా? కరెంటు ఇయ్య కుండె. చెర్ల నుంచి నీళ్లియ్య కుండె. ఇత్నాలు దొర్కకుండె. ఎరువుల కోసమైతే రామగోస ఉంటుండె. పెట్టుబడి చేతికి రాక రైతులు ఉరేసుకుంటుండ్రి. మళ్లీ ఇప్పుడు వచ్చి.. మేం మూడే గంటల కరెంటిస్తం.. మీరు పెద్ద మోటర్లు పెట్కోండ్రి అంటున్నరు. వాళ్లకేమన్నా సిగ్గుందా? వాళ్లకు ఓటేస్తే మళ్లా ముండ్ల కంపల పడ్డట్లే.



**-హరీసింగ్, రైతు, రాంపూర్ తండా, బాన్సువాడ మండలం**

## మూడు గంటల కరెంట్‌తో పంటలు పండించడం కష్టమే

**కాంగ్రెస్** అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటిస్తమని ప్రకటించడం భయంగా ఉంది. మూడు గంటల కరెంట్‌తో నారుమడి కూడా పారదు. ఇక ఆర్నెళ్ల పంట తీయడం రైతులకు కష్టమే. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే బోర్ల నుంచి నిమిషాల్లో నీళ్లు యింకిపోతాయి. నీళ్లు లేకపోతే మోటర్లు కాలిపోతాయి. రిపేర్ కోసం చాలా ఖర్చవుతుంది. రైతుల మీద చాలా ఆర్థికభారం పడుతుంది. పంటల మీద వచ్చే లాభమంతా ఖర్చులకే సరిపోతుంది. రేవంత్‌రెడ్డి చెప్పిన పాలసీ అమలు చేస్తే రైతులు దెబ్బతింటరు. వ్యవసాయం మొత్తం కుప్పకూలుతుంది. మళ్లీ చీకటి రోజులు రావాలని కోరుకోం..

**-సాయిలు యాదవ్, రైలు, ఇబ్రహీంపేట్, బాన్సువాడ మండలం**





## కాంగ్రెసోళ్లు రైతులను పట్టించుకోరు..

కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు ఎవుసం పని చేసెటోళ్లను మస్తు బాధవెట్టింది. కంటినిండ నిద్ర ఉండకుండె. రాత్రి కరెంటనీ.. పొద్దుగాళ్ల కరెంటనీ.. నానా గోసవెట్టిండ్రు. నీళ్లు పారియ్యాలంటే బోర్లు, బాయిలకాడనే పండుకుంటుంటిమి. ఒక్కొక్కోళ్లు తినతందుకు గూడా ఇంటికి పోకుండ్రి. ఇంటిదిక్కు పోతే పొలం ఎండిపోతదాయె. కాంగ్రెసోళ్లు రైతులను అసలే పట్టిచ్చుకోరు. ఇప్పుడు ఏ బాధా లేకుంట కేసీఆర్ సార్.. 24 గంటల కరెంటిస్తున్నడు. మంచి దిగుబడి వస్తున్నది. మళ్లా బీఆర్ఎస్ సర్కారే రావాలె. లేకపోతే మస్తు ఆగమైతం.

**-జగ్రాం నాయక్, రైతు, బోర్లం క్యాంపు తండా, బాన్సువాడ మండలం**



## మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లు వసూలు చేస్తరు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మోటర్లకు మీటర్లు పెడ్తరేమో.. 3 గంటల కరెంటుతో ఏం వ్యవసాయం చేస్తం? కొంచెం ఎక్కువ కరెంటు కాలిస్తే రైతుల దగ్గర బిల్లులు వసూలు చేస్తరా? ఇవన్నీ మమ్మల్ని ముంచే కుట్రలే కనిపిస్తున్నయ్. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఓటేస్తే మొదటికే మోసం. పొలం పారియ్యడానికి ఎవరైనా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటారా? రేవంత్‌రెడ్డికి ఏ రైతు దగ్గరైనా కనిపించిందా? రైతులకు ఏం గావాలో సీఎం కేసీఆర్‌ను చూసి నేర్చుకో..

**-భాస్కర్, రైతు కాద్లాపూర్.**

## మూడు గంటల కరెంటుతో చిన్న మడి కూడా తడవదు..

కాంగ్రెస్ ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో చిన్న మడి కూడా తడవదు. వాళ్లు మాయ మాటలు చెప్పి మోసం చెయ్యాలని చూస్తున్నరు. రైతులు అప్పటిలాగా అమాయకంగా లేరు. అన్నీ అర్థం చేసుకుంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొమ్మని రేవంత్‌రెడ్డి చెప్తున్నడు.. సిగ్గనిపిస్తలేదా? ఇంకా ఏదైనా మంచి చేస్తామని చెప్పాలెగానీ గిలాంటి ఫాల్తూ ముచ్చట్లు ఎందుకు? బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను చాలా మంచిగ చూసుకుంటున్నది. కాంగ్రెస్, టీడీపీ సర్కార్లు ఉన్నప్పుడు రైతులు అనుభవించిన బాధలు సీఎం కేసీఆర్‌కు తెలుసు. అందుకే ఫ్రీగా 24 గంటల కరెంట్ ఇస్తున్నడు. పేద రైతులు అప్పులపాలు కాకుండా పెట్టుబడి సాయం ఇస్తున్నడు. రైతుబీమా, పంటలకు మద్దతు ధర వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇవన్నీ ఉంటాయనే నమ్మకం లేదు. అందుకే బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటం.

**-గంగాధర్, రైతు, హన్మాజీపేట్, బాన్సువాడ మండలం**



## 10 హెచ్‌పీ మోటర్లు కాంగ్రెస్ కొనిస్తదా?

కాంగ్రెస్ వచ్చి 3 గంటల కరెంటిస్తే రైతులకు సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే చాలా ఖర్చయితది. గరీబ్ రైతులతోని అంతగానం పెట్టుబడి కాదు. రేవంత్‌రెడ్డి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నడు.. గా మోటర్లను కాంగ్రెస్ కొనిస్తదా? కేసీఆర్ సర్కారు 24 గంటల కరెంటిస్తున్నది. ఇప్పుడున్న బోర్లే మంచిగ పోస్తున్నయ్. పేదోడైనా.. పెద్దోడైనా ఏ బాదరాబంది లేకుండా సంబురంగా పంటలు పండించుకుంటున్నడు. కాంగ్రెస్ నాయకుల గాలి మాటలు నమ్మం. ఎప్పటికీ బీఆర్ఎస్ సర్కారే ఉండాలె.

**-సయ్యద్ అమీన్, రైతు, బోర్లం, బాన్సువాడ మండలం**

